రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 27, 2014

# లోక్పాల్ ను నియమించే విధానం ఇది కాదు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

లోక్పాల్, లోకాయుక్త చట్టం, 2013 ఆ ఆలోచన సంభవించిన 46 ఏండ్ల తరువాత చట్ట రూపం దాల్చింది. ఒక సంస్థను ఏర్పాటుచేయడం అంటే ఒక పెద్ద సవాలు. అతి ఉన్నతమైన విశ్వాసం, యోగ్యులైన, న్యాయబద్ధంగా ఉండేవారిని నలుగురు న్యాయమూర్తులుగా ఉన్న వారిని, నలుగురు న్యాయమూర్తులు కాని వారిని లోక్పాల్ సభ్యులుగా నియామకం చేయడంకోసం ఎంపిక చేయాలి. ఇప్పుడు పదవీ విరమణ చేయనున్న యు.పి.ఎ. ప్రభుత్వం హుటాహుటిన ఎన్నికలకు ముందు ఈ నియామకాలను చేయ పూనుకోన్నది. ఈ దశగా అది నిబంధనలను తప్పించి నియామకాలను చేయడానికి పూనుకోన్నది. ఆ ప్రక్రియలో శాసన నిబంధనలను, ఉచితమైన అంశాలను ఉల్లంఘించింది. ఇప్పుడు జరుగుతున్న ఉల్లంఘనలను విశదీకరిస్తాను.

**1. ఆ చట్టంలోని సెక్షన్ 4 (4) ఉల్లంఘన**:

ఆ చట్టంలోని సెక్షన్ 4 (4) ఇలా పేర్కొన్నది , "లోక్పాల్ యెక్క అధ్యక్షున్ని, సభ్యుల ఎంపిక చేసే సెలెక్షన్ (ఎంపిక) కమిటీ దాని ప్రక్రియను అదే నిర్నయించు కొంటుంది." సెలెక్షన్ కమిటీ ఇప్పటికి ఒకేఒక సారి, ఫిబ్రవరి 21, 2014 నాడు, సమావేశం అయ్యింది . ఆ సమావేశంలో యోగ్యులైన అభ్యర్థులను వెతికే సర్చి కమిటీకి సభ్యులను నియమించారని నాకు తెలిసింది. సెలెక్షన్ కమిటీ ఎంపిక ప్రక్రియను నిర్ధారించాల్సింది పోయి, ఉద్యోగులు శిక్షణ విభాగం (డి.ఓ.పి.టి.) జనవరి 17, 2014 నాడు, అంటే సెలెక్టు కమిటీని ఏర్పాటు చేయక ముందే, లోక్పాల్ కు న్యాయమూర్తుల నుండి న్యాయమూర్తులు కానివారి నుండి దరఖాస్తు పత్రాలు కోరుతూ ప్రకటన విడుదల చేసింది. నేను ప్రధాన మంత్రికి ఈ విషయంలో జనవరి 20 నాడు, జనవరి 30, 2014 నాడు ఉత్తరాలు వ్రాసాను. నేను ప్రధాని నుండి రెండు ఉత్తరాలు అందుకోన్నప్పటికీ, నేను వాసిన

విషయాలపై వివరణ అందలేదు. ఈ చట్టం క్రింద డి.ఓ.పి.టి.కి ఎటువంటి పాత్రా లేనప్పటికీ తమకు తామే నిబంధనలు వ్రాసుకొని తమకు దానిలో పాత్రను ఖరారు చేసుకొన్నారు. ఈ చట్టం ప్రకారం ఈ పాత్రను సెలెక్షన్ కమిటీ, సర్చ్ కమిటీలు పోషించాలి. ఇప్పుడు జరిగిన దానిని చూస్తే ఈ రెండింటిలో ఏదీ ప్రకటనను ఇవ్వడంగానీ లేక దరఖాస్తు పెట్టుకోవలసినదిగా అభ్యర్థులను కోరడంగానీ లేక అభ్యర్థుల జాబితాను తగ్గించడంలోగానీ వారి పాత్ర లేనేలేదు. ఈ అనిని పూర్తిగా డి.ఓ.పి.టి. అన్యాయంగా దోచుకోన్నది.

## 2. యోగ్యులైన వారు ఈ పదవులకు దరఖాస్తు చేసుకొంటారని ఆశిస్తున్నాము:

ప్రధాన మంత్రికి జనవరి 20, 2014 నాడు వ్రాసిన ఉత్తరంలో నేనిలా వ్రాసాను, “పదవీ విరమణ చేస్తున్న లేక పదవిలో ఉన్న హై కోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ తరువాతకోరే పదవికి దరఖాస్తు చేసుకోవాలి అనే ప్రక్రియ వారు ఉన్న పదవుల పరపతిని మంటకలిపేస్తున్నది. పదవీ విరమణ చేసిన జడ్జీలు వారి యోగ్యతను ఆమోదించమని ప్రభుత్వంతో మొరపెట్టుకోవడం అంటే వారు వారి మర్యాదను, పరపతిని వదులు కొంటున్నట్టే. దరఖాస్తు చేసుకొన్న న్యాయమూర్తి లోక్పాల్ సంస్థ సభ్యులుగా నియమించడానికి ఉత్తమమైన వారు కాక పోవచ్చు. పరిస్తితి ఏదయినప్పటికీ, అసలు దరఖాస్తు పెట్టుకోమని పిలుపును ఇవ్వాలా లేదా అనే విషయాన్ని సెలక్టు కమిటీ నిర్ణయిస్తుంది.” ప్రభుత్వం ముందుపడి దరఖాస్తులు పెట్టుకోవాలని ఫిబ్రవరి 7, 2014 నాడు ప్రకటించింది. చాలామంది పదవిలో ఉన్న న్యాయమూర్తులు అటువంటి పని చేస్తే తమ పదవి మర్యాదకు, పరపతికి భంగం కలుగుతుంది అని చెబుతూ దరఖాస్తులు పెట్టుకోవడానికి నిరాకరించారు అని నాకు తెలిసింది. కానీ, మరికొందరు వారి దరఖాస్తులను పరిగణించడానికి పంపమని ప్రధాన న్యాయమూర్తికి తమ వివరాలను పంపారు. ఆ ప్రకటన పారాగ్రాఫ్ 15 ఉద్దేశం ఏమిటంటే పదవిలో ఉన్న న్యాయమూర్తులు వారి సొంత, ఉద్యోగ వివరాలు, అనుభవం, సాధించిన లక్ష్యాలు వివరంగా ఒక దరఖాస్తులో పంపాలి. న్యాయమూర్తి ఆ పదవికి ఎలా అర్హులు అన్న వివరాలతో కూడిన యోగ్యతా పత్రాన్ని పారాగ్రాఫ్ 16 ప్రకారం పంపాలి. ఈ యోగ్యతా పత్రాన్ని 200 పదాల లోపు తయారుచేయాలి. ఈ ప్రక్రియను ఎవరు నిర్ధారించారు? సెలెక్టు కమిటీగానీ లేక సర్చ్ కమిటీగానీ కావు, కానీ అది డి.ఓ.పి.టి.పై ఉన్న మంత్రిగారు చేసినది. ఈ చట్టం

క్రింద అతనికి ఎటువంటి పాత్రా లేదు. అయినప్పటికీ, ఈ అధికారాలను డి.ఓ.పి.టి. అన్యాయముగా దోచుకొని తమకు తామే ఆపాదించుకొన్నారు.

### 3. సర్చ్ కమిటీ పని నిర్ణయాన్ని డి.ఓ.పి.టి. తగ్గించింది:

తయారు చేసిన ఈ నిబంధనలు ఈ చట్టం క్రింద వారి అధికారలకు అతీతమైనవి. నిబంధన 10 ప్రకారం సర్చ్ కమిటీ యోగ్యులైన అభ్యర్థుల జాబితాను తయారు చేసి సెలెక్షన్ కమిటీకి సమర్పిస్తుంది, అది భారత ప్రభుత్వం యొక్క డి.ఓ.పి.టి. ఇచ్చిన జాబితా నుండే యోగులైన వారిని ఎంచుకోవలసి వస్తుంది. జాబితాలో ఉన్న వారిలో కొందరిని ఎంపికచేసే అధికారం డి.ఓ.పి.టి.కి ఇవ్వడం జరిగింది. ఆ విధంగా సర్చ్ కమిటీ యొక్క అధికారాలను మరింత తగ్గించడం జరిగింది. దాని పరిధి తరగడంతో సర్చ్ కమిటీ క్లర్క్ పనితో సరిపెట్టుకొని డి.ఓ.పి.టి. ఇచ్చిన జాబితా నుండి కొందరిని మత్రమే ఎంపిక చేయడంతో దానిపని ముగుస్తుంది.

సర్చ్ కమిటీలో ఉన్న ప్రముఖ సభ్యుల్లో ఒకరైన శ్రీ ఫలి ఎస్. నారిమాన్ సర్చ్ కమిటీలో సభ్యులుగా ఉండగలిగే గౌరవాన్ని తిరస్కరించారని పత్రికలద్వారా తెలిసింది. ఉన్నత స్థాయి కలిగిన ఎవరూ రబ్బర్ స్తంపుగా వ్యవహరించడానికి అంగీకరించరు అనేది తెలిసిందే. ప్రభుత్వం సర్చ్ కమిటీని తమ పార్టీ మద్దతుదారులతో నింపాలని ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వ న్యాయవాదుల పేర్లు కూడా సర్చ్ కమిటీకి సభ్యులుగా ఉండాలని ప్రతిపాదించిన వారిలో ఉన్నట్టు తెలిసింది. న్యాయవ్యవస్థ నుండి ప్రభుత్వ న్యాయవాదులు, మీడియాలో దాదాపు కాంగ్రెస్ సంవద్ధాత అన్నంతగా వ్యవహరించే వ్యక్తిని సర్చ్ కమిటీకి ప్రతిపాదించారు. శ్రీమతి సుష్మా స్వరాజ్ ఈ పేర్లకు తమ ఆమోదాన్ని తెలపడానికి నిరాకరించారు. ఒక ప్రభుత్వ సంస్థ ఒక పార్టీకి మాత్రమే సొత్తుగా వ్యవహరించరాదని కాంగ్రెస్ తెలుసుకోవాలి. ఎంత విశ్వసనీయమైన సంస్థలను మనము సృష్టిస్తే, మన వ్యవస్థ అంత ఉన్నతంగా ఉంటుంది. సర్చ్ కమిటీని అనగత్రొక్కి, లోక్పాల్ సంస్థను తమ మిత్రుల పేర్లతో నింపడం అనేది సంస్థ పురోగతికి అనుగుణంగా లేకపోవచ్చు. యు.పి.ఎ. ఇప్పటికే సి.బి.ఐ., సి.ఎ.జి., పి.ఎ.సి., జే.పి.సి., సి.వి.సి. లాంటి సంస్థలను విస్చిన్నం చేసింది. లోక్పాల్ ఈ దాడిని తట్టుకో గలుగుతుందని నేను ఆశిస్తున్నాను.

*****